నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
15.02.2026

# కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

- జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 14:**

నారాయణఖేడ్ పట్టణంలో అంబేద్కర్ భవనంలో కల్లు గీత కార్మిక సంఘం నారాయణఖేడ్ డివిజన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నరసింహ గౌడ్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులకు గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని. బడ్జెట్లో గౌడ కులస్తుల సంక్షేమం కోసం గీత కార్మికుల ఉపాధి కోసం 5000 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క నిరాహార దీక్షకు జిల్లా లోని గౌడ సోదరులు గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని. ఇచ్చినవారికి 4000 పెన్షన్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని.. దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులందరికీ కొత్త పెన్షన్ మంజూరు చేయాలి. పెండింగ్ లో ఉన్న ఎనిమిది వందల మందికి సుమారు 14 కోట్ల ఎక్స్రేషియాను వెంటనే లో విడుదల చేయాలని. గత బడ్జెట్లో కేటాయించిన 70 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గీత కార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం జరిగే ఈ నిరాహార దీక్షలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో.భూమా గౌడ్ లక్ష్మా గౌడ్ బాగా గౌడ్ అంజా గౌడ్. శ్రీనివాస్ గౌడ్. శ్రీకాంత్ గౌడ్ సాయిబాబా గౌడ్, నర్సింహ గౌడ్, గౌరవ అధ్యక్షులు రామచందర్ గౌడ్, భూమా గౌడ్ ర్యాకల అంజగౌడ్, విఠల్ దాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# పుల్వామా ఉగ్రదాడిలో అమరవీరులకు విజేత హై స్కూల్‌లో ఘన నివాళులు

**నిలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 14:**

నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి వేషధారణలతో పాల్గొని సైనికుల త్యాగాన్ని స్మరించుకున్నారు. పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తి, కర్తవ్యనిష్ఠను అలవరుచుకోవాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, జవాన్ల ధైర్యసాహసాలను ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి భావనలను మరింతగా పెంపొందించేందుకు పాఠశాల కృషి చేసిందన్నారు.




# లిటిల్ స్టార్ స్కూల్లో వెజిటబుల్ డే సంబరాలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్)కుత్బుల్లాపూర్:**



లిటిల్ స్టార్ స్కూల్లో వెజిటబుల్ డే సంబరాలు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని 125 డివిజన్ గాజులరామారం లో గల లిటిల్ స్టార్ స్కూల్లో విద్యార్థులు వెజిటేబుల్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకాల కూరగాయలను తెచ్చి వాటికోసం ఏర్పాటుచేసిన స్టాళ్లలో ఉంచి అమ్మకాల నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని విద్యార్థులచే ఏర్పాటుచేసిన స్టాళ్లలో కూరగాయలను కొనుగోలు చేశారు. విద్యార్థులు వివిధ రకాల కూరగాయలను వాటి ఉపయోగాలను తల్లిదండ్రులకు వివరంగా తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు అన్ని రకాల కూరగాయలలో ఉండే పోషక విలువలు అవి చేసే మేలు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అభినందించారు. ఇలాంటి సృజనాత్మకత అందించే కార్యక్రమాలను నిర్వహిస్తున్న లిటిల్ స్టార్స్ స్కూల్ ఉపాధ్యాయులను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని, ఉపాధ్యాయులు మహేశ్వరి జ్యోతి, సుధా, నవ్య, భాగ్య, అపర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

**- సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్**

**- భీమేశ్వర ఆలయంలో పూజలు**

**- ఆర్టీసీ ఉచిత రవాణా బస్సు ప్రారంభం**

**- రాజన్న ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలన**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో అర్చకులు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ కు స్వస్తితో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనం అందించారు.

**ఆలయ విస్తరణ పనుల పరిశీలన**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన ఫోటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు.

**ఉచిత బస్సు సర్వీసులు ప్రారంభం**

వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.

**ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ఆర్ అండ్ బీ, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నూతన గోశాల నిర్మాణం, ఇతర అంశాలపై చర్చించారు. ఇప్పుడు ఉన్న గోశాలలో ఎన్ని కోడెలు ఉన్నాయని ఆరా తీశారు. వాటి సంరక్షణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ పనులపై సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేసి వివరించారు సమావేశంలో ఆర్అండ్ బీసీఈ రాజేశ్వర్ ఎస్ఈ రాములు ఈఈ నరసింహాచారి ఆలయ ఈఈ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ యు పి పి టి ఎస్ గర్వించదగ్గ నాయకురాలు డాక్టర్ ఫాతిమా పటేల్‌కు గౌరవ డాక్టరేట్ పురస్కారం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉపాధ్యాయ రంగంలో తనదైన ముద్ర వేస్తూ ఆర్ యు పి పి టి ఎస్ (రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్) బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మన సంఘం నాయకురాలు, వికారాబాద్ జిల్లా గంగారం వాస్తవ్యురాలు శ్రీమతి ఫాతిమా పటేల్ కు డాక్టరేట్ పురస్కారం లభించడం పట్ల జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తోంది. చెన్నైలోని గ్లోబల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ఆమె ఈ అరుదైన పురస్కారాన్ని అందుకున్నారు.

**వృత్తి పట్ల నిబద్ధత - సంఘం పట్ల అంకితభావం:**

డాక్టర్ ఫాతిమా పటేల్ గారు గత 15 సంవత్సరాలుగా హిందీ భాషా పరిరక్షణకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఆమె పనిచేసిన ప్రతి చోటా వంద శాతం ఫలితాలు సాధించి 'బెస్ట్ టీచర్'గా నిలవడమే కాకుండా, ఆర్ యు పి పి టి ఎస్ సంఘం ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**విశిష్ట గుర్తింపు వరుస పురస్కారాలు:**

మండల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం ఆమె వృత్తి నైపుణ్యానికి నిదర్శనం.

**సాహిత్య కృషి:**

తన భర్త డాక్టర్ ఫారూఖ్ పటేల్ ఆజాద్ ప్రోత్సాహంతో హిందీ సాహిత్యం బాలల సాహిత్యంపై ఆమె చేసిన రచనలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి.

**జిల్లా శాఖ అభినందనలు:**

డాక్టర్ ఫాతిమా పటేల్ వంటి ప్రతిభావం తులైన నాయకులు ఉండటం మన ఆర్ యు పి పి టి ఎస్ కుటుంబానికి గర్వకారణం. ఆమె సాధించిన ఈ విజయం జిల్లాలోని ఉపాధ్యాయ లోకానికి సంఘం సభ్యులందరికీ గొప్ప స్ఫూర్తిని స్తుందని జిల్లా అధ్యక్షులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్ ప్రధానో పాధ్యాయులు కృష్ణయ్య పేర్కొన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆశిస్తూ, జిల్లా శాఖ పక్షాన ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.



**ధన్యవాదాలతో..**

డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు (అధ్యక్షులు) శ్రీ ఎజాస్ అహ్మద్ (ప్రధాన కార్యదర్శి)జిల్లా కార్యవర్గంఆర్ యూ పి పి టి ఎస్ వికారాబాద్ జిల్లా శాఖ

# కామారెడ్డి మున్సిపాలిటీలో పెరిగిన కాంగ్రెస్ బలం

- షబ్బీర్ అలీ సమక్షంలో పార్టీలోకి భారీ చేరికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో పలువురు స్వతంత్ర కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ పట్టు మరింత బిగుసుకుంది.

**పార్టీలో చేరిన వారు:**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ క్రింది వార్డుల స్వతంత్ర అభ్యర్థులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు:40వ వార్డు: ఎస్. నాగమణి భాస్కర్ గౌడ్ 38వ వార్డు: ఇప్ప ఉమా రాణి శ్రీనివాస్ 3వ వార్డు: షేక్ బబ్లువీరికి మహ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**మెజారిటీ దిశగా కాంగ్రెస్:**

ఈ ముగ్గురు కౌన్సిలర్ల చేరికతో కామారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలం 22కు చేరుకుంది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై నమ్మకంతో ఉన్నారని, పట్టణ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# అల్విన్ కాలనీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ జరిగిన మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. ముఖ్యమంత్రి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో ఈ విజయంతో అందరికి తెలిసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నామని అన్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ, అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ల సహకారంతో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం



కృషిచేసి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గోపాల్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, నవాజ్, లింగం, సుధాకర్, నాగరాజు, మహేష్, ఖలీమ్, సుధాకర్, రవీందర్, హనుమంతు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనైతిక రాజకీయాలపై ప్రజలు పోరాడాలి

**- ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ 4వ వర్ధంతి సందర్భంగా "రాజకీయాలు ప్రజల-కర్తవ్యం" అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు మియాపూర్ లో నిర్వహించిన కార్యక్రమాలలో ముందుగా మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద తాంద్ర కుమార్ భారీ స్తూపం వద్ద నివాళులర్పించి ర్యాలీగా వచ్చి ముజాఫర్ అహ్మద్ నగర్ గల ఆఫీస్ వద్ద సభ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ తాంద్ర కుమార్ చిత్రపటానికి విగ్రహానికి పూల మాల వేసి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలక పార్టీల అనైతిక రాజకీయాల పై ప్రజలు పోరాడాలని,ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడోసారి అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తమ తప్పుడు విధానాలను కప్పించుకోవడానికి సామ్రాజ్యవాది ట్రంపు ఆంక్షలకు తలొగ్గి మన దేశాన్ని పాలిస్తున్నారని ఆరోపించారు. తన మనువాద పాలనలో స్త్రీలను,గిరిజనులను, దళితులను అలాగే మైనార్టీ మతాలను అనిచివేసే దుర్మార్గపు పాలన కొనసాగిస్తుందని అన్నారు. అలాగే బిజెపి యొక్క అనైతిక రాజకియాలకు స్వతంత్ర సంస్థలైన ఎలక్షన్ కమిషన్, సిబిఐ ఈడి చివరికి న్యాయవ్యవస్థ కూడా వారి పాలనకు తలోగ్గి ఉండే విధంగా బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో భారతదేశ ప్రజల ఆర్థిక స్థితిగతులు రాజకీయ వ్యవస్థ విచ్చిన్నమవుతున్న బిజెపి యొక్క అనైతిక రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని అన్నారు. అలాంటి నైతిక రాజకీయాలకు వ్యతిరేకంగా అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ పాలక దోపిడి వర్గ పార్టీలతో పోరాటాలు నిర్వహించారని అలాగే కూడు గూడు విద్య వైద్యం ప్రజలకు అందాలని చివరి వరకు తాంద్ర కుమార్ ప్రజా చైతన్య పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. కామ్రేడ్ తాంద్ర కుమార్ ఆశయాలకు అనుకూలంగా ఈ దేశంలో రాష్ట్రంలో కమ్యూనిస్టుల ఐక్యత సామాజిక న్యాయ చైతన్యాన్ని ప్రజల్లో తీసుకెళుతున్నామని ఆ దిశగా కామ్రేడ్ తాంద్ర కుమార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలు కలిసి వచ్చి పాలకవర్గాల ప్రజావ్యతిరేక విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు. తాంద్ర కుమార్ స్ఫూర్తితో రాజకీయ విలువలకై ప్రజల కర్తవ్యం పెరగాలి

ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తాంద్ర కుమార్ పోరాట స్ఫూర్తితో రాజకీయ విలువలకై ప్రజల కర్తవ్యం పెరగాలని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఆయా దోపిడి వర్గ



అవకాశవాద రాజకీయ పార్టీ లు ప్రజలకు అనేక వాగ్దానాలు చెప్పి స్వచ్ఛమైన రాజకీయ విలువలను కలుషితం చేస్తున్నారని దానివలన ప్రజలు అనేక ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలను ఇప్పటికే ఎదుర్కొంటున్నారని చివరికి ఈ తరంలో రాజకీయాలు అంటేనే విలువ లేని పరిస్థితికి దిగజార్చారని అన్నారు. ఓ పక్క వారు ఎన్నికల్లో ఇస్తున్న వాగ్దానాలకు గెలిచినంక ప్రజలకు చేస్తున్న సేవ అభివృద్ధి కార్యక్రమాలలో పొంతలేని విధంగా ఉన్నారని ఆరోపించారు. కేంద్రంలో రాష్ట్రంలో పాలించే పాలక దోపిడి వర్గగా పార్టీలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశాన్ని రాష్ట్రాన్ని ప్రజల ఆర్థిక రాజకీయ విలువలను అంటగట్టారని అన్నారు. అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ గారు జరిపిన భూ పోరాటం ఆర్థిక సామాజిక పోరాటాల వలన ఎంతోమందికి నిలువ నీడ దక్కిందని ప్రభుత్వ భూములు రక్షించబడ్డాయని వాటికి చట్టబద్ధత చేయబడాలని అనేక పోరాటాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. కామ్రేడ్ తాంద్ర కుమార్ చేపట్టిన అలుపెరగని పోరాటాలకు రాజకీయ విలువలను కొంచమైన కాపాడబడ్డాయని ఆ కర్తవ్యం ఇప్పుడు ప్రజల మీద ఉందని విలువలు లేని రాజకీయాల శుద్ధి చేయవలసిన తక్షణ కర్తవ్యం ప్రజల మీద ఉందని ఆ ప్రజాచైతన్యమే కామ్రేడ్ తాంద్ర కుమార్ కి నివాళులర్పించడమే నని అన్నారు.ఎంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన యం సి పి ఐ (యు)కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి తుకారం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, తాంద్ర కళావతి, పుష్ప, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, యల్ రాజు, సభ్యులు యం యాదగిరి,కన్నా శ్రీనివాస్, మధుసూదన్, లక్ష్మణ్ రంగా స్వామి, శ్యామ్ సుందర్, విమల,శేరిలింగంపల్లి వామపక్ష నాయకులు, సిపిఎం, కె క్రిష్ణ, సిపిఐ చందు యాదవ్,మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు శివాని, జి లలిత, ఎం డి సుల్తానా బేగం, దొడ్డిరేణుక గూడ లావణ్య, బి అరుణ, డి నర్సింహా,వి అనిత, నాగభూషణం, యం రాణి, శ్రీనివాస్ భూసాని రవి .యం వై కుమార్ .. తదితరులు పాల్గొని ప్రసంగించి ఘనంగా నివాళులర్పించారు.

# మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు

**- బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ శ్రీ మాత నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ శక్తానందాగిరి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచభూత లింగార్చన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. పంచభూత లింగార్చన ద్వారా ప్రకృతి తత్త్వాల పట్ల మనలో గౌరవభావం పెంపొందుతుందని, సమాజంలో శాంతి, ఐక్యతలు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, మాజీ సర్పంచ్ నాగేష్ చారి, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, అజయ్ చౌదరి, మేకల మధుసూదన్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రదీప్, అజయ్ చౌదరి, బిక్షపతి, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్, సాయి, మహిళా నాయకురాలు లలిత, మరియు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు..



# తాండూరు మున్సిపల్ చైర్మన్ గా నీరజ బల్ రెడ్డి!

**- రేపు ప్రమాణ స్వీకారానికి సిద్ధం**

**తాండూరు, పిబ్రవరి 14 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపల్ చైర్మన్ పదవి సాయిపూర్ కు చెందిన నీరజ బాల్ రెడ్డి పేరు ఖరారు అయినట్లు ప్రచారం సాగుతోంది. తాండూరు పట్టణంలోని సాయిపూర్ 12వ వార్డు నుండి నీరజ బల్ రెడ్డి 420 ఓట్ల మెజారిటీతో గెలుపు సాధించారు. మొదటి నుండి చైర్మన్ పదవి నీరజ బాల్ రెడ్డి కే కట్టబెట్టేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సుముకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కి మెజారిటీ సీట్లు రావడంతో చైర్మన్ పదవి నీరజ బాల్ రెడ్డి పేరు ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ముందు నుంచి చైర్మన్ పదవి నీరజ బాల్ రెడ్డి కి ఇస్తారని ప్రచారం కూడా జరిగింది. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కూడా ఆమెకే ఇస్తారని ప్రచారం కొనసాగింది. నీరజబాల్రెడ్డికి చైర్మన్ పదవి కట్ట బెడితే సాయిపూర్ ప్రాంతానికే ప్రాధాన్యత మరింత దక్కుతుంది. తాండూరు మున్సిపల్ పరిధిలో 36 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 19, బిఆర్ఎస్ కు 12,బీజేపీ కి 3 స్థానాలు రాగా ఎం ఐ ఎం 1,స్వతంత్ర అభ్యర్థి ఒక్కరూ గెలుపొందారు. అయితే మొదటి నుంచి మున్సిపల్ పరిధిలో సాయిపూర్ ప్రాంతం కిలకంగా మారింది. గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులలో నీరజ బాల్ రెడ్డి యాట్రిక్ సాధించారు. అదేవిధంగా అబ్దుల్ రజాక్ కూడా యాట్రిక్ కౌన్సిలర్ అయ్యారు. సోమవారం చైర్మన్ ఎన్నిక తో పాటు అదే రోజు ప్రమాణ స్వీకారం చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.



తాండూరు మున్సిపల్ చైర్మన్ గా నీరజ బాల్ రెడ్డి

# గ్రామంలో బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలి

**- గ్రామంలో మద్యపానం అమ్మడం వల్ల కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయి**

**- ఎన్నిసార్లు ఎక్షైజ్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

ఎక్మామిడి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విచ్చలవిడిగా మద్యపానం దర్జాగా అమ్ముతున్నారు గ్రామ ప్రజలు ముందుకు బానిసై అనారోగ్య పాలవుతున్నారని గ్రామస్తులు యువకులు పేర్కొంటున్నారు. గ్రామంలో ఎన్నిసార్లు మందు పై ఎక్సైజ్ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు గ్రామంలో వెంటనే చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను మూసివేసే విధంగా తగిన చర్య తీసుకుని శిక్షలు విధించాలని కోరారు మద్యం తాగి భార్యాభర్తల మధ్యన ఎన్నో గొడవలు గురై ప్రాణాలు తీసుకుని దాక వెళుతున్నారని గ్రామ యువకులు పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో చిన్నచిన్న కూలీలు పనులు చేసుకొని బ్రతికే వాళ్ళు పూర్తిగా పనులకు బంద్ చేసి ముందుకు బానిసలై గ్రామంలోని తాగి తిరుగుతున్నారని అన్నారు గత గ్రామసభలో మందుపై చర్చించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి గ్రామ యువకులు పేర్కొన్నారు అదేవిధంగా గ్రామ సెక్రెటరీ మేడంకు గ్రామంలో మందు అమ్మకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించిన గ్రామ యువకులు



# సీసీ రోడ్ల నాణ్యత ను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాకులో 46 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్ల పని తీరును స్థానిక నాయకులతో కలసి కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పర్యవేక్షించారు. సరైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్ కి మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఈ సందర్భంగా సూచించారు. భవన యాజమానదారులు వెంటనే సరైన పద్ధతులు ప్రకారం డ్రైనేజీ లైన్లను కలుపుకోవాలని, రోడ్లు పూర్తి అయిన తర్వాత డ్రైనేజీ లేదా ఇతర పనులు నిమిత్తం రోడ్లను తవ్వటం పెద్ద సమస్యగా ఉంటుందని, కావున ప్రతి ఒక్క భవన యజమాని డ్రైనేజీ లైన్ ముందుగానే కలుపుకొని సహకరించాలని అన్నారు. ఈ పర్యవేక్షణలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు కె.శివకుమార్, తిరుపతి యాదవ్, టి వి రమణ, ఎం.ప్రసాద్ రావు, నర్సింహారెడ్డి, దీపక్, కాశీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్ స్కూల్, సైరస్ ది రైసింగ్ స్కూల్ల వార్షికోత్సవ వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఫిబ్రవరి 14):**

హయత్ నగర్ లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్ స్కూల్, సైరస్ ది రైజింగ్ స్కూళ్ల వార్షికోత్సవం శుక్రవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్స నాగరాజు గౌడ్ హాజరై పాఠశాల చైర్మన్ డా.స్నేహ, ప్రిన్సిపాల్, డైరెక్టర్ వి. నరేందర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల చైర్మన్ డా.స్నేహ, ప్రిన్సిపాల్, డైరెక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..నాణ్యమైన విద్య అందించడమే తమ సంకల్పమని చైర్మన్ తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన మాత్రమే కాకుండా ఇతర యాక్టివిటీస్ తో పాటు నైతిక విలువలు నేర్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అత్యుత్తమ విద్యను అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలబడుతున్నామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై డి, కృష్ణ గౌడ్ పాఠశాల డైరెక్టర్లు డా. శ్రేయ ఆదిత్య, డా. సౌమ్య, డా. గౌరీ అభినయ్, పద్మ, టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులకు పెన్షన్ ఏర్పాటు చేశాలి

**- మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు..**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులు చాలా వరకు బీద పరిస్థితిలో ఉన్నారు.ఐదు సంవత్సరాలు పాలకులుగా పరిపాలన సాగించి గ్రామాల అభివృద్ధికి ప్రజల అభివృద్ధికి కృషి చేసి పదవి విరమణ తర్వాత కూడ వారి ప్రాంతం అభివృద్ధికే కృషి చేస్తున్నారు.ఎక్కువ శాతం బీద పరిస్థితిలో ఉన్నారు. స్థానిక సంస్థలలో సర్పంచ్,యంపిటీసి,జెడ్పీటీసీ,మండల పరిషత్ అధ్యక్షులు,జిల్లా పరిషత్ అధ్యక్షులు గా పనిచేసారు.జిల్లా పరిషత్ అధ్యక్షులకు స్టేట్ మినిస్టర్ క్యాడర్ ఉన్నప్పటికి పెన్షన్ లేదు.కావున స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులకు పెన్షన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ప్రతికంఠం హేమలత రాజు,మాజీ సర్పంచ్ లు ఎరుకల స్వామి,బి.లక్ష్మమ్మ,జోగు పిచ్చమ్మ,యాస బుచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మహాశివరాత్రి ఉత్సవాలు

- నేరేడ్మెట్లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం లో
- ధరస్య 'విజయోస్తు ! అధర్మస్య నాశోస్తు !!
- ప్రాణీషు సద్భావనాస్తు ! విశ్వస్య కళ్యాణమస్తు !!
- వారణాసి పురపతే భజ విశ్వనాథం"

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

నేరెడ్మెట్ మల్కాజిగిరిఆలయం నిర్మించి 101 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భముగా శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీవిశ్వనాథ దేవాలయము స్థాపితం : 1925 నేరెడ్మెట్ మెయిన్ రోడ్, మల్కాజిగిరిస్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సంవత్సర మాఘ బహుళ ద్వాదశి 14-02-2026 నుండి 16-02-2026 వరకుశ్రీ మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించు చున్నామని సమస్త భక్తజనులకు భక్తిపూర్వకంగా విజ్ఞప్తి చేయు చున్నాము. ఆలయంలో జరగనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలన్నింటిలోనూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అన్నపూర్ణాదేవి, శ్రీ కాశీవిశ్వనాథుల కరుణా, కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.





# మురికి నీరు కలవకుండా పాపాయి కుంటను కాపాడండి

- ఆకుల సతీష్ అల్లాడి మహేష్ ఆధ్వర్యంలోనిరసన వ్యక్తం చేసిన స్థానికులు




**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

పాపాయి కుంటను మురికి నీరు కలవకుండా రాజధాని స్కూల్ నుంచి డైవర్షన్ చేసి ఎస్ ఎన్ డి పి లో కలపాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నిరసన కార్యక్రమం ఆకుల సతీష్ అల్లాడి మహేష్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో కలిసి చేయడం జరిగింది.తురక చెరువు నుంచి పాపాయి కుంటలోకి మురికి నీరు వదలరాదని వారు డిమాండ్ చేశారు.తురుక చెరువు నుంచి రాజధాని స్కూల్ మీదుగా బండారు నుండి వచ్చే ఎస్ ఎన్ డి పి నాలకి మురికి నీరు డైవర్షన్ చేయాలి కోరారు.పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ దాకా రెండు కోట్లపై కేటాయించిన నిధులు తురుక చెరువు నుంచి బండారు లేఔట్ ఎస్ ఎన్ డి పి కి డైవర్ట్ చేయాలన్నారు.పాపాయి కుంటను2021 ముందులాగా మంచినీటి చెరువుగా తీర్చిదిద్దాలనిపాపయ్య కుంటలో తక్షణమే గుర్రపు డెక్కను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.అని డిమాండ్ చేస్తూ అధికారులకి /ప్రభుత్వానికి విషయం అర్థమయ్యే విధంగా నిరసన కార్యక్రమం ఆకుల సతీష్ అల్లాడి మహేష్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో కలిసి చేయడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..





# పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్నివిధాలుగా అండగా ఉంటా

- బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఎముకమజ్జ మార్పిడి చికిత్స (బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్) పొందుతున్న రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లి నివాసి శ్రీ బి. ఆనంద్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 3.25 లక్షల ఎల్ఓసి చెక్కును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురు చూసేవారు ఎల్ఓసి విధానాన్ని దరఖాస్తు చేసుకొని చికిత్స పొందాలన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సతీష్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, శెనిగల ప్రమీల యాదవ్, పార్టీ నాయకులు సాంబశివ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అత్యధికం.. అతి స్వల్పం.. రెండు కాంగ్రెస్ లోనే..

- భారీ మెజారిటీతో నెగ్గిన అందెమోహన్..
- అతి స్వల్ప మెజారిటీతో బయటపడ్డ పెంటయ్య

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

హోరాహోరీగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డుల వారీగా అత్యధిక మెజారిటీని, అతి స్వల్ప మెజారిటీని రెండింటినీ కాంగ్రెస్ పార్టీ అందుకుంది. 14 వ వార్డు నుంచి పోటీ చేసిన యువ నాయకుడు అందెమోహన్ అత్యధికంగా 767 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించగా, 25వ వార్డు నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి పెంటయ్య కేవలం ఎనిమిది ఓట్ల తేడాతో బయటపడ్డాడు..





# ఆధ్యాత్మిక నిలయం.. ఫరూఖ్ నగర్ మండల్ రామేశ్వరం రామలింగేశ్వర స్వామి దేవస్థానం

- షాద్‌నగర్ నియోజకవర్గంలో వెలిసిన పరమశివుడు.. భక్తుల కోర్కెలు తీర్చే రామలింగేశ్వరుడు








**నీలగిరి వార్తా ప్రతినిధి షాద్ నగర్**
**14/02/2026**

షాద్‌నగర్ (రామేశ్వరం):రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండలం, రామేశ్వరం గ్రామంలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవ స్థానం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయం, భక్తుల పాలిట కొంగు బంగారమై, దక్షిణ తెలంగాణలోనే ప్రముఖ శైవక్షేత్రంగా గుర్తింపు పొందింది.స్థల పురాణం మరియు విశిష్టతత్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో ఈ ప్రాంతానికి విచ్చేశారని, ఇక్కడి ప్రశాంత వాతావరణంలో శివలింగాన్ని ప్రతిష్టించి అర్చించారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ఈ గ్రామానికి రామేశ్వరం అని, ఇక్కడి స్వామికి రామలింగేశ్వర స్వామి అని పేరు స్థిరపడింది. ఆలయ ప్రత్ పర్యాటకులను, భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.ప్రశాంత నిలయం: ఫరూఖ్ నగర్ మండల కేంద్రానికి అతి సమీపంలో ఉండి, పట్టణ కోలాహలానికి దూరంగా ప్రకృతి ఒడిలో ఈ ఆలయం కొలువై ఉంది.తీర్థం: ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్ర కోనేరు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది.విశేష పూజలు – ఉత్సవాలుప్రతి ఏటా మహాశివ రాత్రి పర్వదినాన రామేశ్వరంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తాయి. షాద్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల మరియు ఇతర జిల్లాలు నుండి కూడా వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. భక్తులకు సౌకర్యాలునియోజకవర్గ కేంద్రమైన షాద్‌నగర్ నుండి ఫరూఖ్ నగర్ మీదుగా రామేశ్వరం చేరుకోవడానికి రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయి. ముగింపు: షాద్‌నగర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్న రామేశ్వర రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగి, మనశ్శాంతి కలుగుతుందని భక్తులు నమ్ముతారు ఈ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని భక్తుల కోరిక.

# ఆలయాలు ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక విలువలకు కేంద్ర బిందువులు

- బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ సొసైటీ కాలనీలో గల కామాక్షి సామేత ఏకాంబర్ నాథ్ స్వామి ఆలయ 7వ వార్షికోత్సవంలో బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయాలు ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక విలువలకు కేంద్రబిందువులని తెలిపారు. ఇలాంటి వార్షికోత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి, భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ, బలరాం రెడ్డి, ఇస్మాయిల్, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నాయుడు, రవి, రాజా, బుజ్జి, భద్రయ్య, రాజు, దుబాయ్ శ్రీను, హరీష్, గిరి, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సంపత్ మాధవ్ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మేడి చంద్ర శేఖర్ మరియు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



# సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థులలో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయి

- బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట పరిధి మగ్దూమ్ నగర్ లోని శ్రీ సాయి విద్యనికేతన్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రదర్శనలు పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, సాంకేతిక ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సైన్స్ పై ఆసక్తి పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థులలో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, అజమ్, బ్రహ్మానంద చారి, ముంతాజ్ అలీ, నాగరాజ్, చంద్రశేఖర్, రాములు, ఖాదర్, గిరి, షాష పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, గడ్డమీది బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీపాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ





- కొత్త సాంప్రదాయానికి నాంది పలికిన తల్లిదండ్రుల పాదపూజ
- అలరించిన విద్యార్థినీ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

పాఠశాల స్థాయిలోనే సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్నామని ఎస్ పి ఆర్ స్కూల్స్ చైర్మన్ అలుగువెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విచ్చేసిన చైర్మన్ అలుగువెల్లి కరుణాకర్ రెడ్డి వివిధ హోదాలలో ఉన్న పాఠశాల డైరెక్టర్స్, ఫౌండర్స్, ప్రిన్సిపాల్ తో కలిసి ప్రారంభ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ జన్మనిచ్చి పెంచి పెద్ద చేసి చదివించిన తల్లిదండ్రుల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేమని విద్యార్థులకు మొదటి గురువు తల్లిదండ్రులేనని ఆ తదుపరి తరగతి గదిలో ఉపాధ్యాయు డేనని తెలిపారు. సమాజానికి చక్కటి పౌరులను అందించేందుకు ఉపాధ్యా యులు గురుతరమైన బాధ్యత తీసుకోవాలని అందుకోసం తమ పాఠశాల ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. వివిధ హోదాల్లో వచ్చిన మాట్లాడుతూ అతిథులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో సైతం మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సాయంకాలం చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి . ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మాట్లా డుతూ తమ చిన్నారులను ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ తీసుకోవాలని అన్నారు. హైదరా బాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా తమకు తమ పిల్లలకు ఎంతో సౌకర్య వంతంగా రెసిడెన్షియల్, సెమి రెసిడెన్షి యల్ ,స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలను నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ చైర్మన్ అలుగువెల్లి కరుణాకర్ రెడ్డి , విజినరీ ఫౌండర్ శ్రీపతి రెడ్డి, కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి ఎస్ పి ఆర్ పాఠశాలల ప్రిన్సిపాల్ వాస శ్రవణ్ కుమార్, చెన్నూరు లింగం, తో పాటు డైరెక్టర్స్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా శివాలయాలకు విరాళం

- ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చల్లా లక్ష్మీకాంత్ దంపతులు పూజలు నిర్వహించారు. జన్మదినం సందర్భంగా సైనిక్ పురి కాలని లోని అమృత్ పార్కులో గల శివాలయానికి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గుడి రంగుల నిమిత్తం 2516/- విరాళంగా గుడి నిర్వాహకులు దండు శ్రీనివాస్ కు అందజేసిన చల్లా లక్ష్మీకాంత్ . అంతేకాకుండా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పిల్లలమర్రి శివాలయానికి 2016/- లు విరాళంగా అందజేశారు. పట్టణం లోని పలువురు ప్రముఖులు చల్లా లక్ష్మీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# మునగాలచెరువుగట్టు శివాలయంలో ప్రారంభమైన శివరాత్రి వేడుకలు

- నేడు 11:30 నిమిషాలకు శ్రీశ్రీ పార్వతి గంగాధర స్వామి కళ్యాణ మహోత్సవం
- శివాలయ కమిటీ చైర్మన్ వాసా శ్రీనివాసరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 14**

మునగాల:మునగాలమండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి గంగాధర స్వామివార్ల కళ్యాణోత్సవ మహాశివరాత్రి పురస్కరించుకొని 14వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు,దేవాలయ కమిటీ చైర్మన్ వాస శ్రీనివాసరావు మాట్లాడుతూ,మండల కేంద్రంలో చెరువుగట్టుపై స్వయంభుగా వెలసిన కాకతీయుల కాలం నుండి నేటి వరకు విశేష పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి గంగాధర స్వామి వాళ్ళ కళ్యాణవాసం సందర్భంగా శనివారం ఉదయం గణపతి పూజ, పుణ్య హవాచనం, నవగ్రహ పూజ, కలశ స్థాపన రుద్రాభిషేకం, తో ప్రారంభించామని ఆయన అన్నారు. 15న ఆదివారం ఉదయం 11:30 నిమిషాలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త వృషభ లగ్న శుభ ముహూర్తమున శ్రీ శ్రీ పార్వతి గంగాధర స్వామి కళ్యాణ మహోత్సవం జరుగునని తెలిపారు, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.



# దేశంలో రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి





- ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫ్లమైనది- "భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం" వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో" మునగాల పరగణా లో జగన్నాథపురం, నరసింహులగూడెం, కలకోవ, గ్రామాలు ముందువరుసలో ఉన్నాయి- సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 14**

మునగాల: మునగాల మండలం అంటనే ఒక చరిత్ర నేపథ్యం ఉన్నటువంటి మండలమని,ముఖ్యంగా జగన్నాథపురం గ్రామంలో అనేకమంది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనేకమంది అసువులు బాసారని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం మునగాల మండలం జగన్నాథపురం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక సభ లో ఆయనముఖ్య అతిథిగా మాట్లాడారు.. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో అనేక మంది అసువులు బాసారని, భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో జగన్నాథపురం గ్రామం నుండి అనేక మంది పాత్ర పోషించారని ఆయన అన్నారు. ప్రజలు ఓటు వేసి అధికారం ఇచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఉచిత విద్యతోపాటు, ఉచిత వైద్యాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ కూడా మహిళలకు ఇవ్వలేదని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడా బాబులకు అండగా ఉంటుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన అన్నారు. కేరళ రాష్ట్రంలో ఉన్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉచిత విద్యను అమలు చేయాలన్నారు. కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రతి ఒక్కటి తెలంగాణ ప్రభుత్వం అనుసరించాలని ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. అందరికీ సమానమైనటువంటి అవకాశాలు ఉండాలన్న, అలాంటి సమాజం కోసం పోరాడేది సిపిఎం పార్టీ ఎర్రజెండా మాత్రమే అని ఆయన అన్నారు. రేపు జరగబోవు ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేయాలన్నారు. గ్రామాలలో ఉండే ప్రజలు కార్యకర్తలు తెగబడి పని చేయాలన్నారు. ఎర్రజెండా పక్షాన నిలబడడం కోసం ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, ములకలపల్లి రాములు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, సర్పంచ్ బొల్లం యమునా, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా,జిల్లాపల్లి నరసింహారావు, జూలకంటి విజయలక్ష్మి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, కొండారెడ్డి, సుందరయ్య గోపయ్య, శాఖకార్యదర్శులు భూతం ఎంకన్న, దైవ సైదులు, షేక్ ఖాజాబీ, ఖాదర్, సైదులు, కలకోవ గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, నరసింహులగూడెం సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవకు పట్టం కట్టిన 45 వ వార్డు ప్రజలకు ధన్యవాదములు

- వార్డు కౌన్సిలర్ గా మూడవసారి గండూరి పావని క్రపాకర్ విజయం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు నుండి మూడవసారి గండూరి పావని క్రపాకర్ ను కౌన్సిలర్ గా గెలిపించిన వార్డు ప్రజలకు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వార్డు కౌన్సిలర్ గా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన గండూరి పావని క్రపాకర్ దంపతులు ధన్యవాదములు తెలిపారు. శనివారం నాడు వారు వారి నివాసం లో మాట్లాడుతూ తాము గత పది సంవత్సరాల నుండి వార్డు ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వార్డు ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఐదు సంవత్సరాలు కూడ ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. శనివారం నాడు వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి గండూరి పావని క్రపాకర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# 20వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన కౌన్సిలర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణ 20వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటనలో శనివారం కృతజ్ఞతలు తెలియజేశారు. తనను 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లందరికి శిరస్సు వంచి నమస్కరిస్తూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి తనను కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించిన ఓటరు ప్రజలందరికీ తాను రుణపడి ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తనకు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి అవకాశం కల్పించి గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వార్డు అభివృద్ధికి తాను కృషి చేస్తానని ఆమె తెలిపారు. తన గెలుపు కోసం పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు మహిళలకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.

# జూకంటి శంకర్ బాబు మృతి బాధాకరం

- ఆదర్శప్రాయుడు జూకంటి శంకర్ బాబు చిత్రపటానికి నివాళులర్పించిన
- కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 14**

మునగాల:మండలపరిధిలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీనాయకులు జూకంటి శంకర్ బాబు మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం కృష్ణానగర్ లో ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమంలో పాల్గొని, వారికుటుంబసభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులుఅర్పించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, జూకంటి శంకర్ బాబు, బిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని, నిబద్ధతతో పార్టీకి సేవలం దించారని ఆయన సేవలను కొనియాడారు, ఈకార్యక్రమంలో పార్టీనాయకులు కార్యకర్తలు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 33వ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు

- 33వ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి ఏసుపాదం

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

ఫిబ్రవరి 14




మునగాల:కోదాడమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 33వ వార్డు నుండి బరిలో నిలిచిన తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన వార్డు ఓటరు మహాశయులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి రుణం తీర్చుకుంటానని 33వ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి ఏసు పాదం, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, తన విజయానికి రాత్రిబవుళ్లు కృషి చేసిన ప్రతీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని, వార్డు సమస్యలను తన సమస్యగా భావించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, టి పి సి సి డెల్గేట్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కోదాడ మున్సిపాలిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్నేని కుసుమవెంకటరత్నం బాబు, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,ల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని పగిడిపల్లి ఏసు పాదం తెలిపారు.

## ఉద్యోగాల క్యాలెండర్ ను ప్రభుత్వం ప్రకటించాలి

- కోదండరామ్ ను విమర్శించే స్థాయి కవిత కు లేదు. టీజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు....

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం....

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఉద్యోగాల క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు సూచించారు. మండలం బోని కొత్తకొత్తూరు లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాల క్యాలెంకర్ ను ప్రకటించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. అదే విధంగా ఉద్యమకారుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే ప్రకటించాలని కోరారు..వర్గాల అగ్రహానికి గురికావద్దని పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ కు పట్టం కట్టారని పేర్కొన్నారు. తాము సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలుపుకు సహకరించినట్లు తెలిపారు. టీజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ పై మాజీ ఎమ్మెల్సీ కవిత అవాకులు, నివాకులు పేలటం మానుకోవాలని సూచించారు తీరు మారకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే జిల్లాలలో అన్ని కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం



చేయనున్నట్లు తెలిపాడు నేలకొండపల్లి లో జరిగినపాలేరు డివిజన్ సదస్సు ను విజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు బీ. రాజేందర్నాయక్, మాదాసు శ్రీనివాసరావు. గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల చారిత్రక విజ్ఞాన యాత్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చరిత్ర, సామాజిక శాస్త్రాల విభాగాలకు చెందిన 100 మంది విద్యార్థులు శనివారం చారిత్రకవిజ్ఞాన యాత్రకు బయలుదేరారు. యాత్రలో భాగంగా వారు రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు ప్రాంతాలను సందర్శించనున్నారు.కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తరగతి గదుల జ్ఞానానికి పరిమితం కాకుండా ప్రత్యక్ష అనుభవం ద్వారా చరిత్రపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ దాస్, డాక్టర్ రాజు, డాక్టర్ రంజిత్, డాక్టర్ శివ, డాక్టర్ శారద, డాక్టర్ వసంత, డాక్టర్ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.




## చాత్తాద శ్రీవైష్ణవ సంగం వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నిక

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం స్థానిక రంగషాయిపేట వరంగల్ శ్రీ రామానుజం జగదీశ్వర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశంలో నూతన వరంగల్ జిల్లా ఛాతాద శ్రీవైష్ణవ సంగం 2026-2029...3 సంవత్సరాలకి గాను గౌరవాధ్యక్షులుగా శ్రీ రామానుజం. జగదీశ్వర్,జిల్లా అధ్యక్షులుగా తిరుణహరి. చందర్, ప్రధాన కార్యదర్శి గా దాస్యం. రూపావతి, ఉపాధ్యక్షులు గా మిట్టపల్లి. శ్రీనివాస్, దాస్యం. శ్రీనివాస స్వామి, మహిళల ఉపాధ్యక్షులు.ధాసరధి ప్రభావతి, గోవిందం.పద్మావతి, కోశాధికారి దాస్యం. నారాయణ స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి జగన్నాదం. వేణుగోపాల్, దాస్యం.నవీన్, సంప్రదాయ కార్యదర్శి. వరయోగుల. వేణుమాధవ్, స్పోర్ట్స్ కల్చరల్ పుల్లఖండం. నీరజ, సమన్వయ కర్త దాస్యం. రంగనాధ స్వామి, ఈసీ సభ్యులు. వరయోగుల. వేశీకటేశ్వర్లు,పుల్లఖండం. సత్యనారాయణ, లక్ష్మణ్, హరిప్రసాద్, శ్రీకాంత్ స్వామి, రేపల్లె. నరేందర్, కుర్మాచలం. ఆంజనేయులు, వరయోగుల. కృష్ణ, ఎస్పీ. శ్రీనివాస్ స్వామి, జగన్నాదం. ఉషశ్రీ, వరయోగుల అర్చన, లక్ష్మి ప్రసాద్, కార్యవర్గం ఏకగ్రీవంగ సుమారు 60 మంది సభ్యుల మధ్య జరిగింది, ఇట్టి నూతన ఎన్నిక పారదర్శకంగా నిర్వహించిన రామనుజం జగదీశ్యర్, దాస్యం .రంగనాధ స్వామి, భూపాలపల్లి.రవి కుమార్, వర్ధన్నపేట శేషగిరి, నవీన్, నర్సంపేట నుండి ఎస్పీ శ్రీనివాస్ పాల్గొని నూతన కార్యవర్గం బాధ్యతలు ఎజెండా చర్చ వారి వారి అభిప్రాయాలు చెప్పారు, నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తిరుణహరి. చందర్ మాట్లాడుతూ చాతాధ శ్రీవైష్ణవ



బంధు సేవలో ఒక మెగా ఆత్మీయ సమ్మేళనం, వివాహ పరిచయ వేదిక, బతుకమ్మ, ముగ్గులపోటి కార్యవర్గ సమావేశలు, ఆధాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు,ఇట్టి కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు శ్రీరామనుజం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర సంఘానికి అనుబంధంగా వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మూడు సంవత్సరాలకి గాను బంధుసేవలకై అందరు ముందుకు రావాలని కార్యక్రమాల్లో కలిసికట్టుగా బంధుసేవలో ఉండాలని చెప్పారు, అనంతరం నూతనంగా ఎన్నికైన వారు వరంగల్ జిల్లా చాతాధ శ్రీవైష్ణవ సంగం పేరు నిలపెడతామని చెప్పారు ఎన్నికైన అందరికి సీనియర్ కార్యకర్త దాస్యం. రంగనాధ స్వామి కృతజ్ఞతలు చెప్పారు.

## శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి దేవాలయము కాశిబుగ్గ లో

- మహాశివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు పూర్తి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం మహాశివరాత్రి మహోత్సవాల పురస్కరించుకొని నేడు జరుగబోయే శివరాత్రి పర్వదినాన్ని గూర్చి పూజలు 12 :05 నివల నుండే మహాన్యస పూర్వక రుద్రాభిషేకాలు అర్చనలు నిర్విరామంగా సావ4:30 నివల వరకు జరుగుతాయి అటుపిమ్మట స్వామివారిని దర్శించుకోవడం జరుగును తరువాత సావ 6 గంవల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు తెల్లవారు వరకు భక్తి సంగీత కార్యక్రమాలు జరుగును. గౌరవాధ్యక్షులు శ్రీ గుండేటి నరేంద్ర కుమార్ 20 వ డివిజన్ కార్పొరేటర్ గారి అధ్యక్షతన శివరాత్రి జయప్రద చేయడం కొరకు సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది.డావగోనె జగదీశ్వర్,ఓరుగంటి కొమురయ్య,మండల శ్రీరాము, బోడకుంట్ల వైకుంఠం,పాశికంటి రమేష్, సముద్రాల పరమేశ్వర్, ముచ్చర్ల ప్రభాకర్,తోట బాలరాజు,బండారి భాస్కర్,యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్ , మార్తఅంజనేయులు,పెండ్యాల కొమురయ్య, చింగారపు చిరంజీవి, పెండ్యాల స్వరాజ్య , వెల్దండి లక్ష్మణ్ , పెరమళ్ల లక్మణ్ , వలుపదాసు గోపి, బాల మోహన్ , చంద్రశేఖర్, పాల్గొన్నారు.



## ప్రేమ పేరుతో కొంతమంది పోకిరిలు నయవంచనకు పాల్పడి

- అమ్మాయిల జీవితాలతో ఆటలాడుకుంటారు.
- సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి2 శేషాద్రి రెడ్డి హెచ్చరించారు.

నీలగిరి వార్త ప్రత్యేక ప్రతినిధి



ఫిబ్రవరి 14 ప్రేమికుల రోజు,వాలెంటైన్స్ డే రోజున అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇటీవల సోషల్ మీడియా ప్రభావం విపరీతంగా పెరిగిపోయిందని ఫేస్బుక్ ఇన్స్టాల్ బాలికలను పరిచయం చేసుకుంటున్నా మృగాలు ప్రేమ పేరుతో వంచన గూర్చేస్తున్నా అన్నారు వారి మాటలు నమ్మి ఇంట్లో నుంచి బయటికి వస్తున్న చిన్నారుల ఇంకా దాడులకు గురవుతున్నారని ఇలాంటి పోకిరిల పట్లంగా ఉండాలని హెచ్చరించారు వాలంటైన్స్ డే సందర్భంగా హోటల్లో యువతీ యువకులకు రూమ్స్ ఇచ్చేటప్పుడు ధూపత్రాలు కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు మహిళలు అని తెలిస్తే గదులు అద్దెకు ఇచ్చిన పోలీసులు తనకిలో పట్టుబడ్డ ఆ తర్వాత చట్ట ప్రకారం శిక్ష ఆరులవుతారని హోటల్ యజమానులకు డిసిపి శేషాద్రి రెడ్డి హెచ్చరించారు.

## 150 ఏళ్ల దేశభక్తికి ప్రేరణ వందేమాతరం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వందేమాతరం 150వ జయంతోత్సవాల్లో భాగంగా , భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ కరీమాబాదులోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ విద్యార్థులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలతో పాటు వందేమాతరం పూర్తి పాఠంతో రూపొందించిన లామినేటెడ్, మల్టీకలర్ క్యాలెండర్లు (కాలమానిని) ని పంపిణీ చేస్తూ బీవీపీ కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ, వందేమాతరం-150 ఏళ్ల దేశభక్తికని ప్రేరణగా పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు గాను భారత్ వికాస్ పరిషత్ కృషి చేస్తున్నదని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోవడం శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థులు వందేమాతరం స్ఫూర్తితో క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి ఉపాధ్యక్షుడు గోవిందరాజులు పాల్గొన్నారు. అనంతరం వరంగల్లోని సాహితీ స్కూలు కివి హై స్కూల్ ఇండియన్ కిడ్స్ హై స్కూల్ సరస్వతి హై స్కూల్ లలో సైతం క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిల్లా రవి సాహితీ స్కూల్, సతీష్ కివి స్కూల్, జ్ఞానేశ్వర్ సింగ్ ఇండియన్ కిడ్స్ స్కూల్, యుగంధర్ రాజు సరస్వతి స్కూల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీవాణి జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ సంబరాలు

సుల్తానాబాద్ ఫిబ్రవరి-14 నీలగిరి వార్త:

సుల్తానాబాద్ మండలం బొంతకుంటపల్లి లోని విజయ ఏసి ఫంక్షన్ హాల్ లో శ్రీవాణి జూనియర్ కళాశాల వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయం సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి మీ లక్ష్యాన్ని సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకుని రావాలన్నారు. అనంతరం కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ ఇష్టపడి ఏకాగ్రతతో చదివి గత సంవత్సరం సాధించిన మార్కుల కన్నా ఎక్కువ మార్కులు తీసుకురావాలన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు వారు ఈ విద్యా సంవత్సరం వివిధ క్రీడా పోటీలలో సాధించిన విజయాల ను వార్షిక నివేదిక లో సమర్పించడం జరిగిందని, తెలిపారు. అనంతరం డిగ్రీ పీజీ ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉండి ఉన్నత స్థానాలకు పెఎదగాలన్నారుఈ సందర్భంగా గత సంవత్సరం కళాశాల టాపర్లుగా నిలవడంతో పాటు స్టేట్ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ రెస్పాండెంట్ రేకులపల్లి శశాంక డైరెక్టర్ సుష్మ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది..






## ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన

- ఇంతేజార్ గంజ్ బ్లూ కోట్ పోలీస్ సిబ్బంది.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం 12.30ని. లకు 100 కు డయాల్ చేయగా బ్లూ కోట్ కానిస్టేబుల్ మాట్ల రాజయ్య కృష్ణ వచ్చి అండర్ బ్రిడ్జి రైలు పట్టాల మీద ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళను కాపాడి ఆత్మహత్య చేసుకునేటకు కారణాలను వివరాలు తెలుసుకొనగా మహిళ బంధువులతో గొడవపడి జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్యకు చేసుకొనుటకు నిర్ణయించుకున్నట్లు బాధితురాలు లోక బోయిన శారద వివరాలు వెల్లడించింది అని పోలీసులు తెలియజేశారు. స్టేషన్ కు వారి బంధువులను పిలిపించి మాట్టేవాడ పోలీస్ స్టేషన్ కీ తీసుకొని వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి వారి బందువులకు అప్పగించారు. బాధిత మహిళ లోకబోయిన శారద తరపు బంధువులు శారద ప్రాణాలు కాపాడినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే వంశీకృష్ణ కృషి వల్ల మహిళా కడుపులో ఉన్న గడ్డ తొలగింపు మాజీ సర్పంచ్ కాట్రావత్ రవీందర్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 నీలగిరి వార్త:

లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన మొగుళ్ల చెన్నమ్మ భర్త తిమ్మయ్య అనే మహిళ గత కొన్ని వారాలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ, వారు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో అప్పాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాట్రావత్ రవీందర్ మరియు కాంగ్రెస్ యువ నాయకులు వేముల రామచందర్ మన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది . స్కానింగ్ రిపోర్ట్స్ చూసి వెంటనే, ఆ మహిళకు అచ్చంపేట ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన చికిత్స అందించి, ఆమె కడుపులో ఉన్న దాదాపు 1కేజీ గడ్డను ఆపరేషన్ చేసి తొలగించడం జరిగింది. ఆపద అంటే వెంటనే స్పందించి ఆదుకుంటున్న మన ఎమ్మెల్యే వంశీ కృష్ణ కి మరియు తన వంతుగా గ్రామ ప్రజలకు సహాయం చేస్తున్న మాజీ సర్పంచ్ రవీందర్ కి గ్రామస్థులు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో అలకొండ రమేష్, వేముల రాంచందర్, అండ్ సలేశ్వరం.తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతి సభ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎంసిపిఐ (యు) పోలీట్ బ్యూరో సభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి నాలుగో వర్ధంతి సభ రమేష్ పల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వీజూ×(ఖ) రాష్ట్ర కమిటీ సభ్యులు జబ్బర్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో ప్రజలకు అనుగుణ మైన ఆర్థిక సామాజిక రాజకీయ వ్యవస్థను అందించడంలో పాలకవర్గాలు విఫల మైనాయి అన్నారు ప్రజలపై అనేక ఆర్థిక భారాలు పన్నుల బారాలు మోపబడుతు న్నాయని అన్నారు నిరుద్యోగం పెరుగుతుంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని రైతుల కార్మికుల హక్కులు చట్టాలు కలరాయబడుతున్నా యని అన్నారు విద్యా వైద్యం లో కార్పొరేట్ సంస్థ చేతుల్లో బందీగా ఉన్నాయి అని మహిళలపై దళిత గిరిజనులపై దాడులు హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నా యన్నారు మనువాదం పేరుతో మతోన్మాదం ప్రజలపై బుస కొడుతుందని ప్రజల ఓట్లతో గెలిచిన ప్రతినిధులుగా ఆర్థిక రాజకీయ నేరస్తులుగా చలామణి అవుతున్నారని అన్నారు కామ్రేడ్ తాండ్ర కుమార్ పటేల్ పట్వారి గిరి కి వ్యతిరేకంగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం రాష్ట్రంలో దేశంలో వీజూ×(ఖ) పార్టీని రాజకీయంగా సైద్ధాంతికంగా



నిలబెట్టడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు హైదరాబాద్ మహానగరంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు స్వాధీన పోరాటంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని నిలువ నీడలేని అణగారిన ప్రజలకు నీడను కల్పించడం కోసం సాగిన పోరాటంలో ముందుండి పనిచేసిన గొప్ప నాయకుడు అన్నారు వీజూ×(ఖ) జిల్లా కమిటీ సభ్యులు సదానందం జిల్లా నాయకులు సత్తయ్య అరుణ్ నరేష్ సునీత ఆస్మా కొమరవ్వ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జావెలిన్ పోటీలో అండర్ 20 విభాగంలో జిల్లాల గోల్డ్ మెడల్ సాధించిన అమృత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు ఎం. ఎస్. డి. ఎస్. సెకండ్ ఇయర్ చదువుతున్న ఎం.. అమృత చీఫ్ మినిస్టర్ కప్ 2025 ఫ్రమ్ రూరల్ టు గ్లోబల్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారిచే నిర్వహించబడిన జావెలిన్ త్రో అనే పోటీలో అండర్ 20 విభాగం లో డిస్ట్రిక్ట్ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించి, స్టేట్ లెవెల్ కి ఎంపికయ్యింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి. శోభారాణి,వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి తో పాటు అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు అమృత ను అభినందించారు.



# ఆ గ్రామ జిపిఓ అందరికీ ఆదర్శం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో జిపిఓగా విధులు నిర్వహిస్తున్న పరిగి స్వామి గ్రామంలో విధులు నిర్వహిస్తూ అందరి జిపిఓలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. కానీ కొందరు జిపిఓ లు వచ్చాం పోయమన్నట్టు ఉంటారు కానీ భూంపల్లి జిపిఓ మాత్రం ఉదయం 9 గంటలకు మధ్యాహ్నం 3 గంటల వరకు గ్రామపం చాయతీలోనే ఉంటూ గ్రామస్తులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకుంటూ గ్రామంలోనే అందుబాటులో ఉండడం పట్ల భూంపల్లి గ్రామస్తులు భూంపల్లి జిపిఓ స్వామిని గ్రామస్తులు అభినందించారు. గ్రామ పరిపాలనాధికారిగా కాకుండా ఒక గ్రామ సేవకుడిగా పనిచేస్తున్న జిపిఓ స్వామి గ్రామంలో ఏ కార్యక్రమమైనా ముందుంటు జిపిఓ స్వామి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

# రాజన్న కు టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ప్రసిద్ధి చెందిన శివాలయం ఐన శ్రీ రాజరాజేశ్వర స్వామి వేములవాడ మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున డిప్యూటీ ఈవో లోకనాథం, అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించారు టీటీడీ అధికారులు దేవాలయంలోకి రాగానే పూలమాలవేసి స్వాగతం పలికిన అనంతరం గర్భగుడిలో పూజలు నిర్వహించి, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మీడియా సెంటర్ వద్ద లోకనాథ మాట్లాడుతూ, టిటిడి తరఫున వేములవాడ దేవస్థానానికి గత 28 సంవత్సరాలుగా పట్టు వస్త్రాలు తీసుకువస్తున్నామని, శ్రీ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈవో రమాదేవి ఆలయ అధికారులు సిబ్బంది సిఆర్ఎస్పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు








# ఎన్నికల్లో ఓడిన గెలిచిన సిపిఎం ప్రజల పక్షమే

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసిన ప్రజలకు సహకరించిన ప్రజలకు పార్టీ శ్రేణులకు అందరికీ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున ధన్యవాదాలు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందని సిపిఎం పార్టీకి ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన గెలిపించకపోయిన నిరంతరం కార్మిక రైతు నిరుపేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని కామారెడ్డి జిల్లాలో ఇప్పటికి అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో కూడా అలాంటి పోరాటాలు నిర్వహిస్తామని ప్రజా సమస్యలపై ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకై కార్మిక రైతు హక్కులకై పోరాటాలు నడుపుతామని ఈ పోరాటాలకు ప్రజలు సిపిఎం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి సభ్యులు వెంకట గౌడ్,మోతిరాం నాయక్ కొత్త నరసింహులు ముదాం అరుణ్, పాల్గొన్నారు.




# 17న కామారెడ్డి డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 17న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో మేళా జరుగనుందని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో బహుళజాతి కంపెనీలైన క్యాలిబర్, జస్ట్ డయల్ , డీబీఎస్ బ్యాంక్, 24/7 జాబ్స్, జియో, సాగిలిటి, డిజిటైడ్, ముత్తూట్ , మెడ్‌ప్లస్ లో ఉద్యోగాల కోసం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏదైనా డిగ్రీలో 50శాతం మార్కులు.. ఈ ఉద్యోగ మేళాకు ఏదైనా ఇంటర్, డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ, పీజీలో 50శాతం మార్కులు కలిగి ఉండి 30ఏళ్లలోపు వయసు ఉన్నవారు అర్హులని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 17న ఉదయం 10 :30 లోపు రెజ్యూమ్, అకడమిక్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో హాజరు కావాలని, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల టీఎస్‌కేసీ విభాగంలో లేదా కంపెనీ సంబంధీకులను 9553141962, 8184827291లలో సంప్రదించాలని సూచించారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు రా౦11 రహదారిపై బ్లాక్ స్పాట్ వద్ద రేడియం డ్రమ్ముల ఏర్పాటు. కామారెడ్డి జిల్లా పరిధిలోని పాల్వంచ భవానిపేట గ్రామాల మధ్య గల రా౦11 రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని గుర్తించి, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు మరియు వాహనదారులకు స్పష్టమైన హెచ్చరికలు అందించేందుకు రేడియం స్టిక్కర్లు కలిగిన 9 డ్రమ్ములను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే ప్రదేశంలో గతంలో కూడా 12 రేడియం డ్రమ్ములు ఏర్పాటు చేయబడిన విషయం తెలిసిందే. ఈ చర్యల ద్వారా రాత్రి సమయంలో కూడా వాహనదారులకు ప్రమాద సూచనలు స్పష్టంగా కనిపించి, ప్రమాదాల నివారణకు సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పోలీస్ పరిధిలోని కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామన్, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అనిల్, మాచారెడ్డి పోలీస్ సిబ్బంది, పాల్వంచ మరియు భవానిపేట గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రహదారులపై వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలీసు శాఖ చేపడుతున్న ఈ చర్యలు రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.










# ఘనంగా జిల్లాస్థాయి సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-14 నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలుసుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్ మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు మంచి వేదిక లభిస్తోందని పేర్కొన్నారు.





# ఉచిత పాడి పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం సర్పంచ్ పుట్టా సురేష్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 నీలగిరి వార్త:**

బల్మూర్ మండలంలో తుమ్మన్‌పేట గ్రామంలో ఉచిత పాడి పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం ఏర్పాటు చేసినారు .నాగర్ కర్నూల్ జిల్లా పశుసంవర్ధక శాఖ మరియు (ఖాణా )డిఎన్ డి మహబూబ్ నగర్ సంయుక్తంగా నిర్వహించినారు, పుట్టా సురేష్, సర్పంచ్ ,రాజు డిప్యూటీ సర్పంచ్ మరియు సుధాకర్‌గౌడ్,మాజీ సర్పంచ్ ఖతిజా బేగం వార్డు సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరంలో డాక్టర్ మహేశ్వరి,డాక్టర్ అనిల్, మండల పశువైద్యాధికారులు మరియు డాక్టర్ రాజు మరియు సిబ్బంది కిషోర్ జె వి ఓ. వెంకటయ్య, వెంకటేష్ గోపాలమిత్రులు కరీం, తిరుపతి, పర్వతాలు మరియ విజయ డైరీ సభ్యులు గోపాలమిత్ర సూపర్వైజర్ గోపాల్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కర్ణాపేటలో బంజారా ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక

**దండేపల్లి పిబ్రవరి-14 నీలగిరి వార్త**

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న దేశవ్యాప్తంగా, ముఖ్యంగా బంజారా (లంబాడా) సమాజం అత్యంత ఘనంగా జరుపుకుంటరు 1739లో జన్మించిన సేవాలాల్‌ను బంజారాల ఆరాధ్య దైవంగా, సామాజిక సంస్కర్తగా భావిస్తారు గోర్ బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ వేడుకలు శనివారం దండేపల్లి మండలం కర్ణాపేట గ్రామంలో సర్పంచ్ సుభాష్ దండేపల్లి సర్పంచ్ రాజేశ్వర్ అజ్మీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు భవాని అమ్మారు చిత్రపటానికి మూలమాల వేసి ఆధ్యాత్మిక జెండాను ఆవిష్కరణ చేశారు ఈకార్యక్రమం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిడి వెంగళ్ రావు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం... బంజారాల లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటివి ప్రధానమైనవి. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారు. ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేశారు. మూఢనమ్మకాలు, హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని ఆయన బంజారాలకు హితోపదేశం చేశారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని కొనియాడారు ఈ కార్యక్రమం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ రాతిలాల్ ఆరెపల్లి రమేష్ మరియు బంజారా సోదరులు పాల్గొన్నారు





# కరీంనగర్ కార్పొరేషన్ లో 35కు చేరిన బీజేపీ బలం

- చక్రం తిప్పిన బండి సంజయ్
- మ్యాజిక్ ఫిగర్ దాటిన బీజేపీ
- 66 స్థానాలకుగాను 30 సొంతంగావిజయ కేతనం
- ఫలితాల వెలువడ్డ కొద్దిసేపటికే 4గురు ఇండిపెండెంట్లు, ఒక ఏఐఎఫ్ బి కార్పొరేటర్ బీజేపీలో చేరిక
- రేపు మరో 5 గురు కార్పొరేటర్లు చేరే అవకాశం

**కరీంనగర్ నీలగిరి వార్త**

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటింది. మొత్తం 66 స్థానాలకు గాను బీజేపీ సొంతంగా 30 స్థానాలను కైవసం చేసుకుంది. ఫలితాలు వెలువడిన వెంటనే 13వ డివిజన్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన తెల్ల లక్ష్మీ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోట చేసి గెలిచిన విపల సాయి జ్యోతి బీజేపీలో చేరారు. వీరిద్దరూ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆ తరువాత కొద్దిసేపటికే ఇద్దరు బీజేపీ రెబల్ కార్పొరేటర్లు, మరో ఇండిపెండెంట్ సైతం బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకుని బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. దీంతో బీజేపీ సంఖ్య 35కు చేరుకుంది. వాస్తవానికి కరీంనగర్ కార్పొరేషన్ కార్పొరేటర్ల సంఖ్య 66. వీరితోపాటు స్థానిక ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్(బీఆర్ఎస్) కవ్వంపల్లి సత్యనారాయణ(కాంగ్రెస్), ఎంపీ బండి సంజయ్ (బీజేపీ) ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. దీంతో మొత్తం సభ్యుల సంఖ్య 69కి చేరనుంది. ఈ లెక్కన మ్యాజిక్ ఫిగర్ 35 కావాలి. బీజేపీ ఇప్పటికే 35కు చేరుకుంది. అవసరమైతే మరో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమరయ్య సైతం అవసరమైన పక్షంలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే ఆ అవసరం పడే అవకాశాలు కన్పించడం లేదు. ఎందుకంటే మరో 5 గురు ఇండిపెండెంట్, ఏఐబీపీ తరపున గెలిచిన కార్పొరేటర్లు బీజేపీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. రేపు (శనివారం) వారంతా బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరనున్నారు.

# మహబూబ్ నగర్ కార్పొరేటర్ గా గౌడ్ ని సన్మానించిన

## పెద్దకొత్తపల్లి మండలం మాజీ యం,పి,పి, సూర్య ప్రతాప్ గౌడ్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్పొరేటర్ ఎన్నికల్లో ప్రజలు నమ్మి మహబూబ్ నగర్ కార్పొరేటర్ గా ఆనంద్ గౌడ్ ని 703 మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించారు గెలుపు మహోత్సవంలో మన ప్రియతమ నేత పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ నిన్న రాత్రి ఆనంద గౌడ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మిమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి యొక్క కష్టసుఖాలు తెలుసుకుని ముందుండాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట ఎక్మతాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీధర్ గౌడ్ యాపట్ల సర్పంచ్ గంగమ్మ కృష్ణ గౌడ్ కొత్తపేట సర్పంచ్ మానస చిత్రనాథ్ (రాకేష్), తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**కల్వకుర్తి ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఈ రాష్ట్రంలో సాహిత్యం పైన పలు దఫాలుగా పలు ప్రాంతాల్లో లిటరరీ ఫెస్ట్ లు జరిపి సాహితీ సేవ చేసినటువంటి తెలంగాణ సాహితి ఏర్పడి పదేళ్లయిన సందర్భంలో హైదరాబాదులోని ఏవీ కళాశాల, తెలంగాణ సాహితి సంయుక్త ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ఈ ఉత్సవాలలో కథ, నవల, కవిత్వం, పాట మొదలగు సాహిత్య ప్రక్రియలపై రెండు రోజులపాటు చర్చలు, సమావేశాలు, గోష్టులు, పుస్తక ఆవిష్కరణలు జరుగుతాయని నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వహీద్ ఖాన్ తెలిపారు. తెలంగాణ ఆర్భవించిన తర్వాత తెలంగాణ సాహితి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో భాష, పాటకు జేజేలు, తెలుగెత్తి జై కొట్టు,యువ, మహిళా, ఉర్దూ లిటరరీ ఫెస్ట్ సాహిత్య కార్యశాలలను నిర్వహించింది. తెలంగాణలోని సాహితీవేత్తల ఊర్లకు, ఇండ్లకు సాహితీయాత్రలు చేసి వారిని ప్రభుత్వం, ప్రజలు గుర్తించే విధంగా చైతన్యపరిచింది.యురేనియం తవ్వకాలను నిరసిస్తూ కవి సమ్మేళనాలు నిర్వహించి కవన నిరసనలు తెలిపాం ప్రజల్ని చైతన్య పరిచేందుకు దోహద పడింది.ప్రజల పక్షాన కవులు కళాకారులు నిలబడే సందర్భాలు చాలా తక్కువ. అదే కాకుండా నిరాదరణకు గురి అయినటువంటి సాహితీవేత్తలను తలుచుకోవడం తక్కువే.సాహిత్య సాంస్కృతిక అంశాలు ప్రజల్ని ఎప్పుడూ సన్మార్గంలో పయనించేటట్టు చేస్తుంది అందుకని సాహిత్యాన్ని ప్రజలు ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని కోరారు. దశాబ్ది ఉత్సవాల గోడ పత్రికలు ఆవిష్కరిస్తూ స్థానిక ప్రైవేటు భవనంలో వహీద్ ఖాన్ హాజరై మాట్లాడారు. సాహితీ సభలు నవ సృజన కారులను, ఉత్సాహపరిచి మంచి సృజనను కావించే విధంగా ఉపయోగపడుతుంది ఇటువంటి సభలకు కవులు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానిస్తున్నాం. ఆవిష్కరణ కార్యక్రమంలో రాచమల్ల మల్లికార్జున, ఏ.వెంకటేశ్వర్లు, రామ్ పెరుమాండ్ల, శీనయ్య గౌడ్, రఘురాములు గౌడ్ , ఏపీ మల్లయ్య , బక్కయ్య, సుధాకర్ చంద్రయ్య లు పాల్గొన్నారు.



# మిత్రునికి అండగా బాల్యమిత్రులు జెవిఎస్ఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

**దండేపల్లి పిబ్రవరి-14 నీలగిరి వార్త**

దండేపల్లి మండలం మాదాపూర్ చెందిన రావుల రాజేష్ కుమార్ తండ్రి ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. దీంతో రాజేష్ కు పదవ తరగతి బాల్యమిత్రులు అండగా నిలిచారు. శనివారం మిత్రుడిని పరామర్శించి, 25 కిలో బియ్యం బ్యాగుతో పాటు నిత్యావసర సరుకులను తాము ఏర్పరచుకున్న జెవిఎన్ఆర్ఎమ్ జడ్పీహెచ్ఎస్ ద్వారక వసుదైక కుటుంబం సేవా ట్రస్ట్ (2005) ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు కొత్త సతీష్, కళ్లెం రాజన్న, ముత్యాల గోపి, సొడం రాజు ముత్యాల శ్రీనివాస్, అప్పాసి మహేష్, మహమ్మద్ రఫీక్ లు పాల్గొన్నారు.



# భౌరపూర్ బ్రహ్మారాంభ అమ్మ వారికీ తలంబ్రాలకు వడి బియ్యం అప్పాయి పల్లి సర్పంచ్ విజయ-కృష్ణ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

అప్పాయి పల్లి గ్రామశీ నుండి సంప్రదాయప్రకారం బ్రహ్మారాంభ అమ్మ వారికీ అప్పయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ ఆధ్వర్యంలో చెంచు మరియు గ్రామ ప్రజలు భక్తులు అందరి సమక్షంలో తలంబ్రాలకు వడి బియ్యం మరియు చీర రవిక టవల్ సామాగ్రి నీ చెంచు సమైక్య గ్రామ అధ్యక్షురాలు కి అందజేయడం జరిగింది ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని దాదాపుగా గ్రామం నుండి ఆర్టీసీ బస్సు లో పయనమై భౌరపూర్ బయలుదేరారు .




# ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుక

**దండేపల్లి: ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

దండేపల్లి మండలం లక్ష్మీకాంతపూర్ గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం స్వామివారికి అభిషేకంకీర్తనలు పఠనం. హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణాలు, ఆంజనేయ స్వామి భక్తి గీతాలు ఆలపించడం ద్వారా లక్ష్మీకాంతపురులో భక్తి వాతావరణం నెలకొంది. శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తీర్థప్రసాదాలు.ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్. వార్డు మెంబర్లు. గ్రామస్తులు .భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘోర రోడ్డు ప్రమాదం

## శ్రీశైలం దర్శనానికి వెళ్తున్న కర్ణాటక భక్తుల వాహనం ఢీకొని ముగ్గురు మృతి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

డ్రైవర్ల నిద్రమత్తు, అలసట కారణంగా రోడ్డు ప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. జడ్చర్ల - కోదాడ 167 జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు శ్రీశైలంలోని శ్రీశైలం మల్లన్న దేవాలయం దర్శనార్థం క్రూసర్ వాహనంలో బయలుదేరి వస్తుండగా, ఊర్కొండ మండలం తిమ్మనపల్లి గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు కర్ణాటక వాసులుగా పోలీసులు గుర్తించారు. దైవ దర్శనానికి వెళ్తూ ఈ దుర్ఘటన చోటుచేసుకోవడంతో మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తు లేదా అలసట కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**తొర్రూర్: ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన కీర్తి శేషులు చిదిరాల నారాయణ, వర్ధంతి,సందర్భంగా వారి కుమారుడు లయన్ చిదిరాల నవీన్ కుమార్ సహకారం తో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లావణ్య మెడికల్ షాప్ ముందు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి వజిన పెల్లి శ్రీనివాస్, సెక్రటరీ బోనగిరి శంకర్, లయన్ మాదారపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర కల సాకారం చేసే ప్రజా బడ్జెట్ - ఎమ్మెల్యే గంటా

**విశాఖ/భీమిలి/మధురవాడ నీలగిరి వార్త ఫిబ్రవరి 14:**

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రూపొందించిన బడ్జెట్ స్వర్ణాంధ్ర కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుదీర్ఘ అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూ. 3.32 లక్షల కోట్ల అంచనాతో శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ప్రజా బడ్జెట్ గా ఆయన అభివర్ణించారు. విశాఖ ఎకనామిక్ జోన్ కు రూ. 28 కోట్ల కేటాయింపుల ద్వారా ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి ఉమ్మడి జిల్లాల అభివృద్ధి వేగం పుంజుకుంటుందని చెప్పారు. రాయలసీమ గ్లోబల్ హర్టీ కల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు ప్రకటించి ప్రాంతాల మధ్య సమతూకాన్ని పాటించారన్నారు. పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు ఇవ్వడం బట్టి ఆ రంగానికి ఎంతగా ప్రాధాన్యమిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. జలవనరులకు రూ.18,224 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 13,598 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ. 6,660 కోట్లు, పోలవరానికి రూ. 6,105 కోట్లు కేటాయించడం రైతాంగం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. విద్యుత్ రంగానికి రూ. 13,934 కోట్లు, రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులకు రూ. 13,546 కోట్లు ఇవ్వడంతో మౌలిక వసతులు బలోపేతమవుతాయని వివరించారు. పంచాయతీ రాజ్ కు రూ. 22,942 కోట్లు కేటాయించి గ్రామీణానికి, మున్సిపల్ శాఖకు రూ. 14,539 కోట్లు కేటాయించి పట్టణాభివృద్ధికి ప్రాముఖ్యమిచ్చారన్నారు. సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం హర్షణీమని చెప్పారు. పోలీస్ శాఖకు కొత్తగా 3 వేల వాహనాలు, పోలీస్ అకాడమీకి 94 ఎకరాలు కేటాయింపు.. ఆ శాఖలో స్థైర్యాన్ని పెంచుతుందని తెలిపారు. అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం కల్పించిన ప్రజా బడ్జెట్ రాష్ట్రాభివృద్ధికి ఊతమిస్తుందని పేర్కొన్నారు.



# అమరవీరులకు నివాళి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన సి ఆర్ పి ఎఫ్ సైనికుల బలిదానాలను గుర్తు చేసుకుంటూ వారికి శ్రద్ధాంజలి అర్పిస్తూ కొవ్వూరు పట్టణంలోని పురవీధుల్లో పారా మిలిటరీ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఫెన్స్ సర్వీసెస్ మాజీ సైనికులు కూడా వారి సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రెసిడెంట్ పిల్లి ప్రభాకర్ రావు, బి రాజేశ్వరరావు, డి వి ప్రసాద్,వి వేణుగోపాల్, కే దామోదర్, కోటేశ్వర రావు మరియు పసుపులేటి మొరార్జి బాబు, మద్దుకూరి సుధాకర్, మద్దుకూరి సత్యనారాయణ,నాగు మరియు పవన్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వినూత్నంగా దివ్యాంగులతో ప్రేమికుల దినోత్సవం ఆర్డిఓ దాసిరాజు

**నర్సాపురం ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

సమాజంలో అట్టడుగువర్గాల వారు, పేదలు, దివ్యాంగులతో కూడా ప్రేమికుల దినోత్సవం జరుపుకోవచ్చునని నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు అన్నారు. శనివారం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా నర్సాపురం పట్టణంలో దివ్యాంగులతో ప్రేమికుల దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించి వారిచే ప్రేమికుల దినోత్సవ కేకును ఆర్డీవో దాసి రాజు కట్ చేయించారు. గులాబీ పువ్వులు, స్వీట్ ప్యాకెట్ ఇచ్చి ప్రేమికుల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీవో దాసి రాజు మాట్లాడుతూ ప్రేమికుల దినోత్సవం అనేది యువతీయువకులు జరుపుకునేది మాత్రమే కాదని, పేదలతో, దివ్యాం గులతో, అట్టడుగు వర్గాలతో కూడా జరుపుకోవచ్చునని అన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14 వ తేదీన యానాదులు, కుష్టు రోగులు, రిక్షా కార్మికులు సమక్షంలో ప్రేమికుల దినోత్సవ వేడుకను జరుపుకున్నానని, ఈ ఏడాది దివ్యాంగుల సమక్షంలో నిర్వహించామని ఆర్డీవో దాసి రాజు అన్నారు. దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి తనవంతు సేవలు అందిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉంటూ తోటి వారిని ప్రేమించాలని అన్నారు. అపుడే సమాజంలో సోదర భావం, ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేఖ, విజయ్, ఆదరణ ట్రస్ట్ భగవాన్ , ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ రాంబాబు, నల్లి ప్రసాద్, మధర్ థెరిస్సా దివ్యాంగ సంక్షేమ సంఘ అధ్యక్షులు చిక్కాల వాసు, గుత్తుల వాసు, కడలి యేసు, విల్లూరి సూర్యనారాయణ, మేడిపల్లి సత్య, కడలి దుర్గ, బమ్మిడి అప్పారావు తదితరులు ఉన్నారు.



# కొవ్వూరు డిపో నుండి పట్టిసీమకు ప్రత్యేక బస్సులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : మహాశివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకుని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కొవ్వూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నుండి పట్టిసీమ పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు కొవ్వూరు డిపో మేనేజర్ ఎన్ ఏ నాయక్ తెలిపారు. ఈ నెల 15వ తారీకు అర్ధరాత్రి 12:30 గంటల నుండి ప్రారంభమై 16వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఈ సర్వీసులు కొనసాగుతాయని ఈ బస్సులు ప్రయాణికులు రద్దీకి అనుగుణంగా అందుబాటులో ఉంటాయని స్త్రీ శక్తి పథకంని కి ఈ ప్రత్యేక బస్సులు కూడా వర్తిస్తుందని మేనేజర్ తెలియజేశారు.



# హాలోనెన్ కుటుంబ ఆత్మీయత మరువలేనిది

- హాలోనెన్ కుటుంబ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ
- నవ దంపతులు లీనా కెర్లిన్ ఆశిష్ లను ఆశీర్వదించిన ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ

**గోకవరం పిబ్రవరి 14 నీలగిరి వార్త**

కృష్ణుని పాలెం హాలోనెన్ కుటుంబం యొక్క ఆత్మీయత మరువలేనిదని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు.గోకవరం మండలం కృష్ణుని పాలెంలో హాలోనెన్ కుటుంబ వివాహ వేడుకల్లో జగ్గంపేట శాసన సభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కృష్ణుని పాలెం వాస్తవ్యులు రైమో జోహాని సుహాసిని హాలోనెన్ దంపతుల కుమార్తె లీనా కెర్లిన్ హైదరాబాద్ వాస్తవ్యులు ఆశిష్ కొరాని లకు హైదరాబాదులో అంగరంగ వైభవంగా వివాహం జరిగినది. ఇందులో భాగంగా శనివారం నాడు కృష్ణుని పాలెంలో రిసెప్షన్ విందు కార్యక్రమం వేలాది బంధుమిత్రులతో, అతిరథ మహారథులతో, రాజకీయ నాయకుల ఆశీర్వచనాలతో ఎంతో ఘనంగా జరిగింది. నవ దంపతులు లీనా కెర్లిన్ ఆశిష్ లకు శుభాకాంక్షలు వెల్లివిరిసినవి. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్ కన్నబాబు హాలోనెన్ , జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం మండలం అధ్యక్షులు పిల్లా చంటిబాబు, జగ్గంపేట ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, మారిశెట్టి భద్రం, ఎర్రబాబు, కృష్ణునిపాలెం ఉప సర్పంచ్ కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి గునుపే భరత్ , మండల టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ, పుష్కరకాలవ చైర్మన్ మలిరెడ్డి సిరి, తిరుమలాయపాలెం సర్పంచ్ పురం శెట్టి శివాజీ, నారా ప్రసాద్, రంప యర్రం పాలెం సర్పంచ్ బాదం హర్షిత ప్రకాష్,మండల కార్యదర్శి మండిగ గంగాధర్, బద్దిరెడ్డి రవి, పోసిన ప్రసాద్,గుండా శివప్రసాద్, ఆచంట రాజు, గడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలు

**మంత్రాలయం, డిసెంబర్ 14 నీలగిరి వార్త**

మంత్రాలయం: దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలు కెవిపిఎస్, సిపిఎం, రైతు సంఘంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి. జయరాజు, కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ దళితులు పట్ల చేసినటువంటి సేవ మంచి మనసున్న నాయకుడనీ దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా అలాగే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా కేంద్ర మంత్రి గా పనిచేసిన వ్యక్తి బడుగు బలహీన వర్గాలకు అండదండగా నిలిచిన వ్యక్తి దామోదరం సంజీవయ్య ఆయన ఎన్నో అభివృద్ధి పనులు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చేయడం జరిగిందనీ ఇలాంటి నాయకున్ని జ్ఞాపకం చేసుకోవడం ఆయన ఆశయాలను ఆచరణ చేసుకొని రానున్న కాలంలో దామోదరం సంజీవయ్య ఆశయాల సాధన కోసం పోరాడుతామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘంలా నాయకులు ఎస్ వీరేశ్, కెవిపిఎస్ మండల నాయకులు అనిల్, అంజి, దళిత నాయకులు ఈరన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి శనివారం రోజున అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రాలయం నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు సంబంధించి పలు సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందనీ అలాగే మంత్రాలలోని రాజకీయ పరిస్థితులను కూడా ఆయన వివరించడం జరిగిందని, మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధికి సహకరించాలని వారిని కోరడం జరిగిందనీ వీటన్నింటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.



# మాజీ మంత్రి జోగీ రమేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

మంత్రాలయం: విజయవాడ ఇబ్రహీంపట్నం లోని మాజీ మంత్రి జోగీ రమేష్ ను, ఆయన కుటుంబ సభ్యులను అదే విధంగా అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి శనివారం రోజున పరామర్శించారు. ఇటీవల జరిగిన ఘటనలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని త్వరలోనే మంచి రోజులు వస్తాయని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని వారికి ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి తెలిపారు.



# మానవత్వం చూపిన తల్లిదండ్రులు

**అమలాపురం ఫిబ్రవరి 14 నీలగిరి వార్త**

రోడ్డు ప్రమాదంలో 8 సంవత్సరాల బాలుడు మృతి... అమలాపురం మండలం పేరూరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో బ్రెయిన్ డెడ్ అయి బడుగు భరత్ (8 సంవత్సరాలు) వైజాగ్ హాస్పటల్లో మృతి చెందారు. భరత్ తల్లిదండ్రులు బంధువులు మానవత్వంతో ఆలోచించి. మరణించిన తన కుమారుడు సజీవంగా ఉండాలని అతని కళ్ళు.హార్ట్ కిడ్నీ ఊపిరితిత్తులు దానం చేశారు. భరత్ మృతదేహానికి పేరూరు గ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. భరత్ తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




## ఉత్కంఠ పోరులో స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ విజయం

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నేడు కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ అద్భుత విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌ను చిత్తుచేసింది. వెస్టిండీస్ చేతిలో ఓటమి తర్వాత డీలా పడ్డ ఇంగ్లాండ్‌కు ఈ గెలుపు టానిక్‌లా పనిచేసింది. మొదట బౌలింగ్లో అదిల్ రషీద్ మాయ చేయగా, ఛేజింగ్ లో టామ్ బాంటన్ వీరోచిత ఇన్నింగ్స్ తో జట్టును గెలిపించాడు. స్కాట్లాండ్ నిర్దేశించిన 153 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మరో 10 బంతులు మిగిలి ఉండగానే, 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో ఇంగ్లాండ్ తన సూపర్-8 అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ సారథి హ్యారీ బ్రూక్ బౌలింగ్ ఎంచుకోవడంతో స్కాట్లాండ్ బ్యాటింగ్ కు దిగింది. ఇంగ్లీష్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు స్కాట్లాండ్ బ్యాటర్లు నిలవలేకపోయారు. ఆ జట్టు నిర్ణీత 19.4 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ అయ్యింది. స్కాట్లాండ్ తరపున రిచీ బెరింగ్టన్ 49 పరుగులతో ఒంటరి పోరాటం చేయగా, టామ్ బ్రూస్ 24 పరుగులు జోడించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో వెటరన్ స్పిన్నర్ అదిల్ రషీద్ 36 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. పేసర్ జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీసి ప్రత్యర్థి స్కోరును కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 153 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (2), జాస్ బట్లర్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన జాకబ్ బెథెల్, కెప్టెన్ హ్యారీ బ్రూక్ కూడా స్వీప్ షాట్లకు ప్రయత్నించి వికెట్లు పారేసుకున్నారు. దీంతో ఇంగ్లాండ్ శిబిరంలో ఆందోళన మొదలైంది. అయితే ఈ దశలో క్రీజులోకి వచ్చిన టామ్ బాంటన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 41 బంతుల్లోనే అజేయంగా 63 పరుగులు చేశాడు. ముఖ్యంగా మార్క్ వాట్ వేసిన ఒకే ఓవర్లో మూడు భారీ సిక్సర్లు బాది మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. సామ్ కరన్ (28) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివర్లో విల్ జాక్స్ విన్నింగ్ షాట్ కొట్టి లాంఛనం పూర్తి చేశాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన టామ్ బాంటన్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ విజయంతో ఇంగ్లాండ్ గ్రూప్-సి పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపచుకుని తదుపరి దశకు వెళ్లే అవకాశాలను పెంచుకుంది. మరోవైపు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ స్కాట్లాండ్ కు నిరాశే మిగిలింది.



## టోర్నీలో బోణీ కొట్టిన ఐర్లాండ్? ఒమన్? పై 96 పరుగుల తేడాతో విక్టరీ

టీ20 వరల్డ్?కప్?లో రెండు వరుస ఓటముల తర్వాత ఐర్లాండ్ అద్భుతమైన కమ్?బ్యాక్ ఇచ్చింది. శనివారం ఒమన్?తో జరిగిన మ్యాచ్?లో ఏకంగా 96 పరుగుల తేడాతో నెగ్గి టోర్నీలో బోణీ కొట్టింది. ఐర్లాండ్? నిర్దేశించిన 236 పరుగుల లక్ష్య ఛేదనలో ఒమన్ 18 ఓవర్లలో 139 పరుగుకే కుప్పకూలింది. ఆమిర్ ఖలీమ్ (50 పరుగులు), హమ్మద్ మీర్జా (46 పరుగులు) ఇద్దరే రాణించారు. మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో జోషువా లిటిల్ 3, బ్యారీ మెక్?, మ్యాథ్యూ హాంపీర్స్ చెరో 2, జార్జ్ డాక్రెల్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. లోర్కన్ టక్కర్ (94 పరుగులు; 51 బంతుల్లో; 10ఇ4, 4ఇ6), డిలానీ (56 పరుగులు; 30 బంతుల్లో; 3ఇ4, 4ఇ6), జార్జ్ డాక్రెల్ (35 పరుగులు, 9 బంతుల్లోనే, 5 సిక్స్?లు) రాణించడంతో భారీ స్కోర్ దక్కింది. ఈ వరల్డ్?కప్ ఎడిషన్?లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఒమన్ బౌలర్లలో షకీల్ అహ్మద్ 3, షా ఫైసల్, ఆమిర్ ఖలీమ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ ఇన్నింగ్స్?తో రాణించిన లోర్కన్?కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇక టీ20ల్లో పరుగుల పరంగా ఐర్లాండ్?కు ఇది మూడో అత్యధిక మార్జిన్ విజయం. 2023లో ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్?లో ఐర్లాండ్? ఏకంగా 128 పరుగుల తేడాతో నెగ్గింది. టీ20 హిస్టరీలో ఆ జట్టుకు బిగ్గెస్ట్ మార్జిన్?తో విజయం సాధించిన మ్యాచ్ ఇదే. దీని తర్వాత 2017లో స్కాట్లాండ్?తో 98 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇది రెండో అత్యధికం. అలాగే ఈ మ్యాచ్?లో ఇంకో అరుదైన ఘతన నమోదైంది. ఇరుజట్లలోని ఎడమచేతి వాటం బౌలర్లు ఈ మ్యాచ్?లో 11 వికెట్లు పడగొట్టారు. ఒక టీ20 వరల్డ్?కప్? మ్యాచ్?లో ఎడమచేతి వాటం బౌలర్లు అత్యధిక వికెట్లు పడగొట్టిన మ్యాచ్? ఇదే. బంగ్లాదేశ్ జం ఒమన్ మ్యాచ్?తో ఈ మ్యాచ్? నిలిచింది. అది 2021 వరల్డ్?కప్?లో జరిగింది. ఐర్లాండ్ తుది జట్టు : రాస్ అడైర్, టిమ్ టెక్టర్, హ్యారీ టెక్టర్, లోర్కాన్ టక్కర్ (కెప్టెన్, వికెట్ కీపర్), కర్టిస్ కాంఫర్, జార్జ్ డాక్రెల్, గారెత్ డెలానీ, మార్క్ అడైర్, బారీ మెక్కార్తీ, మాథ్యూ హంఫ్రీస్, జాషువా లిటిల్ఒమన్ తుది జట్టు : అమీర్ కలీం, జతీందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మీర్జా, ఆశిష్ ఒడెదర, మహ్మద్ నదీమ్, జితేన్ రామానంది, వినాయక్ శుక్లా (వికెట్ కీపర్), నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మహ్మద్, షా ఫైజల్, షకీల్ అహ్మద్.





## ప్రియురాలికి హార్దిక్ పాండ్యా మరిచిపోలేని జ్ఞాపకం

ఫిబ్రవరి 15న పాకిస్తాన్‌తో హైవోల్టేజ్ ఉన్నప్పటికీ భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన గర్ల్‌ఫ్రెండ్ మహికా శర్మకు ఈ వాలెంటైన్స్ డేని మరింత ప్రత్యేకంగా మార్చారు. తన గర్ల్‌ఫ్రెండ్ పేరులోని మొదటి అక్షరం 'వీ'ని తన మెడ వెనుక భాగంలో పాండ్యా టాటూ వేయించుకున్నాడు. ఈ టాటూను సెలబ్రిటీ టాటూ ఆర్టిస్ట్ సన్నీ భానుశాలి, లీడ్ ఆర్టిస్ట్ తుషార్ మరానే రూపొందించారు. హార్దిక్ ఎం అక్షరంతో కొత్త టాటూ మహికా శర్మపై తన ప్రేమను వ్యక్తం చేస్తోంది. ఈ వాలెంటైన్స్ డే ఆమెకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఫ్యాన్స్ సైతం కామెంట్లు చేస్తున్నారు. టీమ్ సమాచారం ప్రకారం, హార్దిక్ పాండ్యా మొదట మహికా కోసం కేవలం ఒక చిన్న టాటూ వేయించుకోవాలని అనుకున్నాడు. కానీ వారు తమ రిలేషన్, ఒకరి గురించి ఒకరు మాట్లాడుకుంటున్నప్పుడు, ఆ ఐడియా పెద్దదిగా మారింది. చివరికి వాలెంటైన్స్ డే గిఫ్ట్ గా మారింది. టాటూలో మీరు గమనిస్తే.. 2 చిరుతపులులు ఉన్నాయి. మొదటి చిరుతపులి చాలా పవర్‌ఫుల్, నేచురల్‌గా కనిపిస్తుంది. ఇది హార్దిక్ పాండ్యా బలాన్ని, శ్రమను సూచిస్తుంది. రెండో చిరుతపులి లైన్ ఆర్ట్‌లో రూపొందించారు. ఇది మొదటి చిరుత చుట్టూ తిరుగుతున్నట్లు ఉంటుంది. తన గాళ్‌ఫ్రెండ్ మహికా పేరులోని మొదటి అక్షరం 'వీ' స్పష్టంగా కనిపిస్తుంది. హార్దిక్ మొదట కేవలం మహికా పేరులోని మొదటి అక్షరాన్ని మాత్రమే టాటూ వేయించుకోవాలని భావించాడని సన్నీ భానుశాలి తెలిపారు. కానీ మాట్లాడుతున్న సమయంలో వారి బంధంలోని ఒక స్పెషల్ స్టోరీ బయటకు వచ్చింది. వారు ఒకరికొకరు బలాన్ని అందించే పార్ట్‌నర్స్ కావాలని భావించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అర్థవంతంగా చూపించడానికి చిరుతపులి టాటూ సరైన చిహ్నంగా మారింది. ఈ టాటూ కేవలం ఫ్యాషన్ కోసం మాత్రమే కాదు. కొన్ని టాటూలు కేవలం అడిగితే, లేక ఎవరైనా సూచిస్తే వేసుకుంటారు. కానీ కొన్ని వాటంతట అవే రూపుదిద్దుకుంటాయి. హార్దిక్ ఈ టాటూ నమ్మకంతో పాటు భావోద్వేగంతో తయారైంది. టాటూ ఏదైనా రియల్ స్టోరీని ప్రతిబింబించినప్పుడు, అది కేవలం రంగుగా మాత్రం మిగిలిపోదు. వారికి, ప్రియమైన వ్యక్తికి అది ఒక జ్ఞాపకంగా మారుతుంది. హార్దిక్ పాండ్యా గత ఏడాది 2025లో మహికా శర్మతో తన రిలేషన్ పై స్పందించాడు. ప్రస్తుతం వీరు ప్రేమలో మునిగి తేలుతున్నారు. గతంలో హార్దిక్ పాండ్యా విదేశీ మోడల్, బాలీవుడ్ నటి నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ మే 2020లో ఇంట్లోనే సాధారణంగా వివాహం చేసుకోగా, ఫిబ్రవరి 2023లో రాజస్థాన్‌లో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం వైభవంగా పెళ్లి చేసుకున్నారు. ఏడాదిన్నరలోనే కథ ముగిసింది. అభిప్రాయభేదాలు రావడంతో జూలై 2024లో వారు విడిపోతున్నట్లు ప్రకటించారు. వీరికి కుమారుడు అగస్త్య ఉండగా.. బాలుడి బాధ్యతలను ఇద్దరూ చూసుకుంటున్నారు.







## కుల్దీప్ లేకుండా భారత్ మ్యాచ్ గెలవలేదు టీమిండియా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్

ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో భారత్ తదుపరి మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో, రెండు దేశాల అనుభవజ్ఞులు తమ తమ జట్లపై సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. పాకిస్థాన్‌తో జరిగే హై-వోల్టేజ్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ కోసం టీమిండియా తన ప్లేయింగ్ ఎలెవెన్‌లో కీలక మార్పు చేయాలని సునీల్ గవాస్కర్ సూచించారు. స్పిన్‌కు అనుకూలమైన కొలంబో పిచ్‌పై భారత్ గెలవాలంటే, అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో ఈ పవర్ ఫుల్ స్పిన్నర్‌ను ఖచ్చితంగా జట్టులోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, లెజెండరీ వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ భారత జట్టు యాజమాన్యానికి ఒక ప్రధాన సూచన చేశారు. ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రస్తుతం ఫామ్‌లో లేడని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. నమీబియాతో జరిగిన చివరి మ్యాచ్‌ను వివరిస్తూ, నమీబియా బ్యాట్స్‌మెన్స్ అర్ష్‌దీప్‌ను ఓడించిన విధానం, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తి ఓవర్లు కూడా బౌలింగ్ చేయించలేకపోయాడని, పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతని స్థానంలో స్పిన్నర్‌ను ఆడించాలని ఇది సూచిస్తుందని అన్నారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె బౌలింగ్ చేస్తున్నప్పుడు అర్ష్‌దీప్ తన నాలుగు ఓవర్లు పూర్తి చేయలేదని సునీల్ గవాస్కర్ తెలిపారు. కెప్టెన్‌కి అతనిపై ఉన్న నమ్మకం సన్నగిల్లిందని స్పష్టంగా తెలుస్తుంది. పాకిస్తాన్ లాంటి బలమైన జట్టుతో పోటీ పడేటప్పుడు, ఒత్తిడిలో పరుగులు లీక్ చేసే బౌలర్‌తో మీరు రిస్క్ తీసుకోలేరంటూ ఎత్తిచూపాడు. గవాస్కర్ ప్రకటన సాధారణమైనది కాదు, ఎందుకంటే అతను తరచుగా జట్టు ప్రదర్శనను నిశితంగా పర్యవేక్షిస్తుంటాడు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లు ఎల్లప్పుడూ ఒత్తిడితో కూడిన ఆట అని, శ్రీలంక పిచ్‌లు, ముఖ్యంగా కొలంబోను స్పిన్నర్లకు స్వర్గధామంగా భావిస్తారని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. కుల్దీప్ యాదవ్ మణికట్టు స్పిన్ పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్‌ను నాశనం చేసే అవకాశం ఉందని గవాస్కర్ నొక్కి చెప్పాడు. భారత్ ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో ఆడినప్పుడల్లా వారు విజయం సాధించారని చరిత్ర చూపిస్తుందని ఆయన అన్నారు. కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నర్ అని, అతను లేకుండా పాకిస్థాన్‌ను ఓడించడం కష్టమని ఆయన అన్నారు. హార్దిక్ పాండ్యా మొదటి ఓవర్ వేయడం చూస్తే, పాకిస్తాన్ మ్యాచ్ కోసం అర్ష్‌దీప్ స్థానంలో జట్టు యాజమాన్యం .

## దమ్ముంటే అభిషేక్ శర్మను ఆడించండి'

### సూర్యకు పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా సవాల్!



టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం కొలంబో వేదికగా జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ఓ ఆసక్తికరమైన సవాల్ విసిరారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ గత నమీబియా మ్యాచ్‌కు ముందు కడుపులో నొప్పి కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. అయితే పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా మాత్రం అభిషేక్ కోలుకోవాలని, అతను భారత్ తుది జట్టులో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. "అభిషేక్ శర్మ రేపటి మ్యాచ్ ఆడాలని నేను కోరుకుంటున్నాను. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. మేము అత్యుత్తమ ఆటగాళ్లతోనే పోటీ పడాలనుకుంటున్నాము" అని పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా మీడియా సమావేశంలో పేర్కొన్నాడు. గత ఆసియా కప్‌లో పహల్గాం దాడికి నిరసనగా భారత జట్టు పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. ఇది అప్పట్లో పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై స్పందిస్తూ సల్మాన్ ఆఘా.. "రేపటి మ్యాచ్‌లో క్రీడా స్ఫూర్తి కనిపిస్తుందని ఆశిస్తున్నాను" అని వ్యాఖ్యానించాడు. అయితే మరి పాక్ జట్టు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందా? అని అడగ్గా.. "అది రేపు తెలుస్తుంది" అంటూ దాటవేశాడు. పాక్ బౌలర్ ఉస్మాన్ తారిఖ్ విభిన్నమైన బౌలింగ్ యాక్షన్ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. అతని బౌలింగ్ యాక్షన్ అక్రమమని వార్తలు వస్తున్న నేపథ్యంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా అతనికి మద్దతుగా నిలిచాడు. "అతని యాక్షన్ ఇప్పటికే రెండుసార్లు క్లియర్ అయ్యింది. మీడియా అనవసరంగా హైప్ చేస్తోంది. యాక్షన్ క్లియర్ అయినప్పుడు ఇక చర్చ ఎందుకు?" అని సల్మాన్ ప్రశ్నించాడు. ఉస్మాన్ తారిఖ్ తన వింత యాక్షన్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెడతాడని భావిస్తున్నారు.




# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# అట్లీ-అల్లు అర్జున్ మూవీ సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷-లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ – అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





# ఏప్రిల్ 1న మ పెళ్లి నిజమే ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.






# లోఏశ్ కకనగరాజ్ హీరోగా డిసి

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా మారబోతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ' . ఈ సినిమాకు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. లోకేశ్ కనగరాజ్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను వాలంటైన్స్ కానుకగా విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స్ లో లోకేష్ కనగరాజ్ ఇంటెన్స్ అండ్ రా లుక్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. లోకేష్ ఇందులో దేవదాస్ పాత్రలో కనిపించబోతున్నాడు.

